# బాబా నా ప్రపంచము

**1. నషా –** ఒక్క బాబాయే నా ప్రపంచము... నేను బాబా వాడిని, బాబా నావారు...

– 'ఇప్పుడు స్మృతి సబ్జెక్టులో, అనేక జన్మల వికారాలను వినాశనం చేసుకోవడంలో అటెన్షన్ పెట్టండి. **బాబాయే నా ప్రపంచము అని పక్కా చేసుకోండి.' – అవ్యక్త బాప్‌దాదా**

– బాబా ఎప్పుడూ ఇలా చెప్తూ ఉంటారు, ప్రపంచంలోనే అన్నీ ఇమిడి ఉంటాయి. ఈ ప్రపంచం బయట మరో ప్రపంచమేమీ లేదు. కనుక ఒకవేళ బాబాయే ప్రపంచం అన్నప్పుడు నా సర్వ సంబంధాలు మరియు సర్వ ప్రాప్తులు ఒక్కరితోటే ఉన్నాయా లేక లౌకిక ప్రపంచంలోకి కూడా బుద్ధి వెళ్తుందా అని పరిశీలించుకోండి.

**2. యోగాభ్యాసం –**

బాబాతో మనం చేసిన ప్రతిజ్ఞ – మీతోటే తింటాము, మీతోటే ఆడుకుంటాము, మీతోటే కలిసి నాట్యం చేస్తాము, మీతోటే ప్రతి క్షణం ఉంటాము... చేసిన ప్రతిజ్ఞ అనుసారంగా ఇప్పుడు ప్రతి క్షణం, ఉదయం నుండి రాత్రి పడుకునేవరకు... బాబాతోటే ఉందాము...

- **లేవగానే –** బాప్‌దాదా నా ఎదురుగా ఉన్నారు. వారు తమ ఆశీర్వాద హస్తాన్ని నా తలపై పెట్టి నాకు వరదానాన్ని ఇస్తున్నారు – నా పిల్లలూ! విజయి భవ... విజయి భవ... విజయి భవ...
- **యోగంలో –** బాబా నాతో ఐదు స్వరూపాల డ్రిల్‌ను చేయిస్తున్నారు...
- **స్నానం చేస్తూ –** నేను బాబాపై నీళ్ళు వేస్తున్నాను, బాబా నాపై నీళ్ళు వేస్తున్నారు...
- **అద్దం చూసుకుంటూ –** నా ముఖంలో బాబా మూర్తి కనిపించాలి. అందరికీ నేను కాక బాబా కనిపించాలి...
- **బట్టలు మార్చుకుంటూ –** బాబా, ఒకసారి మెరుస్తూన్న ఫరిశ్తా డ్రెస్ తొడిగితే మరోసారి దేవతా డ్రెస్‌ను తొడుగుతున్నారు...
- **ఆడుకుంటూ లేక వ్యాయామం చేస్తూ –** బుద్ధితో జ్యోతిర్బిందువైన బాబాను పట్టుకోవడము...
- **మురళి వింటూ –** మురళి వినిపించడానికి బాబా పరంధామం నుండి అవతరించారు, అలాగే నేను కూడా ఈ దేహంలోకి అవతరించాను మురళి వినడానికి – మురళి వింటూ ఈ విషయాన్ని 5 సార్లు గుర్తుకు తెచ్చుకోండి...
- **భోజనం చేస్తూ –** నేను బాబా ఒడిలో ఉన్నాను... బాబా తమ చిన్న రాజాకు తమ స్వహస్తాలతో భోగ్ పెడ్తున్నారు...
- **నీళ్ళు, టీ, పాలు త్రాగుతూ –** బాబా నాకు వతనంలో అమృతం త్రాగిస్తున్నారు...
- **ఫోన్ గంట వింటూ –** బాబా అడుగుతున్నారు – పిల్లలూ, ఎక్కడున్నారు? ఏమి చేస్తున్నారు? నా స్మృతిలో ఉన్నారా?

ఈ విధంగా ప్రతి కర్మలోనూ బాబాను తోడుగా పెట్టుకోండి...

**3. ధారణ - సంపూర్ణ సమర్పణత**

– 'మీలోని సంపూర్ణ సమర్పణత మిమ్మల్ని ఒక్క సెకండులో సంపూర్ణంగా చేసేస్తుంది.' – **భగవానువాచ**

– రాయి తనను తాను శిల్పకారుడికి సమర్పించుకున్నప్పుడే పూజ్యనీయంగా అవ్వగలదు. మట్టి తనను తాను కుమ్మరివాడికి సమర్పించుకున్నప్పుడే సుందరమైన కుండగా నిర్మింపబడుతుంది. మనం కూడా ఎప్పుడైతే ఒక్కరికే సమర్పణ అవుతామో అప్పుడే దర్శనీయమూర్తిగా అవుతాము.

**4. స్వచింతన -**

– నేను బాబాను ఎంతవరకు నా ప్రపంచంగా చేసుకున్నాను? బాబా కాకుండా ఇంకెవరెవరు నా ప్రపంచంలో ఉన్నారు?

– ఒక్క బాబానే సంపూర్ణ రూపంలో నా ప్రపంచంగా చేసుకోవడం ఎలా?

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! ప్రపంచములో అన్నింటికన్నా గొప్ప మహత్వము సంబంధాలకు ఉంది. జన్మ తీసుకున్న దగ్గరి నుండి మరణం వరకు వ్యక్తి సంబంధాల ఆధారంతోటే ఉంటాడు. బాబా మనకు అనేక సార్లు ఇలా చెప్పారు – మీరు మీ సర్వ సంబంధాలను నాతో జోడించండి, లేకపోతే అంతిమ సమయంలో ఏ సంబంధమైతే నాతో జోడించలేదో, అదే తనవైపుకు ఆకర్షిస్తుంది. మరి రండి, మనం బాబాతో ఒక్కొక్క సంబంధాన్ని లోతుగా వెళ్ళి అనుభూతి చేద్దాము, తద్వారా మన మనస్సు 'తన ప్రపంచాన్ని' (బాబా) వదిలి ఎటూ వెళ్ళదు, పరిభ్రమించదు.